సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి ...
శుక్రవారం 14 ఫిబ్రవరి 2025 , పేజీలు 04
అదిలాబాద్ - మంచిర్యాల
సూర్య
www.suryaa.com
★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్



# పల్లెల్లో ఇక పంచాయతీ లొల్లి




2లో

- నేతల ప్రసన్నం కోసం గ్రామీణ లీడర్ల పాట్లు.
-నూతన రాజకీయ ఒరవడికి కాంగ్రెస్ నాంది.
-కుల గణన ఆధారంగా రిజర్వేషన్స్
-హామీలను నిలబెట్టుకోనున్న కాంగ్రెస్ సర్కార్

## పీఎం జన్ మన్ యోజన పథకం పై
# అధికారులతో సమీక్ష సమావేశం


- కేంద్ర, రాష్ట్ర పథకాల ద్వారా పక్కా ఇళ్ల నిర్మాణం
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

2లో



## మాదక ద్రవ్య రహిత సమాజం
# నిర్మాణానికి సమిష్టిగా కృషి చేద్దాం

– మంచిర్యాల సి.ఐ. ప్రమోద్ రావు



**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :** యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని, మాదక ద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి సమిష్టిగా కృషి చేద్దామని మంచిర్యాల సి.ఐ. ప్రమోద్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో జిల్లా మహిళ, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నషా ముక్త్ భారత్ అభియాన్, మిషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా నిర్వహించి యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమానికి ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ మనీషా రాథోడ్, కళాశాల ప్రిన్సిపల్ ఎం.డి. సులేమాన్‌లతో కలిసి హాజరయ్యారు. (మిగితా. 2లో)

## గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో
# స్టేజ్-1, 2 అధికారులదే కీలక భూమిక

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్,13 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

స్థానిక సంస్థలు ఎన్నికలు రానున్న సందర్భంగా ఎన్నికల ప్రక్రియ, విధుల నిర్వహణలో స్టేజ్-1, 2 అధికారులదే కీలక భూమిక అని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భావన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్ లతో కలిసి కాగజ్ నగర్, ఆసిఫాబాద్ డివిజన్ లలోని స్టేజ్-1, 2 అధికారులకు, సిబ్బందికి వేరువేరుగా నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను అధికారులు సమన్వయంతో ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, ఈ క్రమంలో అందిస్తున్న శిక్షణను ఏకాగ్రతతో నేర్చుకోవాలని, ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించి ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నడుచుకోవాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి గడువు ముగిసేంత వరకు అధికారులు, సిబ్బందికి కేటాయించిన విధులను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ( మిగితా2లో)

# పంచాయితీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి
## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ఫిబ్రవరి 13, సూర్య మేజర్ న్యూస్**

పంచాయితీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయితీ ఎన్నికల నిర్వహణ, ఆర్ ఓ,ఏ ఆర్ని ఓల విధులు తదితర అంశాలపై రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం లో కలెక్టర్ పాల్గొన్నారు. రిటర్నింగ్ అధికారులకు మాస్టర్ ట్రైనర్ లు ఎన్నికల నిర్వహణ, విధుల నిర్వహణపై అవగాహన కల్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రానున్న పంచాయతీ ఎన్నికల నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం మొదలుకొని, ఎన్నికల లెక్కింపు వరకు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల విధుల నిర్వహణలో అన్ని రకాల ఫారములను జాగ్రత్తగా పూరించాలన్నారు. రోజువారిగా ఎన్ని నామినేషన్ల వివరాలను గ్రామపంచాయతీ కార్యాలయ నోటీసు బోర్డు నందు అందుబాటులో ఉంచాలన్నారు. నామినేషన్ల పరిశీలన ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించి, అనర్హమైన నామినేషన్లను తొలగించాలన్నారు. ఒక వ్యక్తి గరిష్టంగా నాలుగు సెట్ల నామినేషన్లను దాఖలు చేయవచ్చును అన్నారు. నామినేషన్ల చివరి రోజు నాటికి ఏదేని ఒక





నామినేషన్ కు మాత్రమే కట్టుబడి ఉండాలన్నారు. ఒకవేళ నామినేషన్లు తిరస్కరణకు గురైతే సదరు వ్యక్తికి తిరస్కరణ పై అపీలు చేసుకునేందుకు వెసులుబాటు కల్పించాలన్నారు. ఎన్నికలకు 44 గంటల ముందు నుంచి ప్రచారానికి అనుమతి ఉండదన్నారు. ఎన్నికల ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ తనిఖీ, సీల్ వేయుట, తదితర ప్రక్రియలను పూర్తి చేయాలన్నారు. ఓటర్లు తమ వెంట ప్రభుత్వంచే గుర్తించబడిన ఏదేని ఒక గుర్తింపు కార్డును తీసుకురావాలని, గుర్తింపు కార్డు యొక్క చివరి 4 అంకెలు సంబంధిత ఫారంలో నమోదు చేయాలన్నారు. ఓట్ల లెక్కింపు సమయంలో చెల్లుబాటు కానీ ఓట్ల గుర్తింపు ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి పంచాయితీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, డిపిఓ శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్ లు, రిటర్నింగ్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# పల్లెల్లో ఇక పంచాయతీ లొల్లి



**తిర్యాణి , సూర్య మేజర్ న్యూస్**

పల్లెల్లో ఇక పంచాయతీ ఎన్నికల వేడి మొదలు కానుంది.. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల జాతరకు తెర లేపే అవకాశం ఉండడంతో గ్రామీణ స్థాయిలో అవకాశం కోసం ఎదురుచూస్తున్న లీడర్లంతా నేతల ప్రసన్నం కోసం పాట్లు పడే పరిస్థితి కనిపిస్తోంది. సాధారణ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం కుల గణన ను పూర్తిచేసి.. దాని ఆధారంగానే రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలకు వెళ్లేందుకు సిద్ధపడనుండడం రాజకీయాల్లో నూతన ఒరవడికి నాంది పలికింది..

## -చారిత్రాత్మక నిర్ణయంగా కుల గణన

దేశంలోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని సమగ్ర కుటుంబ సర్వే కుల గణన ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసి ఎన్నికల ముందు బీసీలకు 42 శాతం సీట్లు కేటాయిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకొని తెలంగాణ ప్రభుత్వం చెప్పడమే కాదు చేసి చూపిస్తామని నిరూపించుకుంది.. రాష్ట్ర మంత్రివర్గం కుల గణన సర్వేను ఆమోదించి రాజకీయ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని దశాబ్దాల కాలంగా చేస్తున్న బీసీల పోరాటానికి రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం స్థానిక సంస్థల్లో అవకాశం కల్పిస్తామని ప్రకటించి రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించింది. పార్టీలలోని బీసీలంతా ఐక్యరాగంతో ఉద్యమిస్తున్న తరుణంలో ఎన్నికల ముందు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో బిసి డిక్లరేషన్ తో కుల గణన చేసి తీరుతామని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంది. దేశంలోనే 1931లో కుల గణన నిర్వహించగా, అప్పటినుండి ఇప్పటివరకు ఏ రాష్ట్రంలో కుల గణన చేయలేదు. కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాట నిలబెట్టుకొని ఏ రాష్ట్రంలో లేని విధంగా నూతన ఒరవడి సృష్టించింది.

## - 56 శాతంగా బీసీల గుర్తింపు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ కుల గణన ఆర్థిక సర్వే నిర్వహించిన కాంగ్రెస్ ప్రభుత్వం సర్వే ప్రకారం రాష్ట్రంలో 56.33 శాతం బీసీలున్నట్లు తేల్చి చెప్పారు. 2014లో బీసీ జనాభా 51శాతం ఉండగా సమగ్ర కుటుంబ కులగనన సర్వే ప్రకారం బీసీలు46.25 శాతం ఉండగా మైనార్టీ బీసీలు 10.08 అంతా కలుపుకొని రాష్ట్ర వ్యాప్తంగా 56.33 శాతం ఉన్నట్లు కుల గణన సర్వే నివేదిక తేల్చి చెప్పింది. జనాభాలో సగానికి పైగా బీసీలే ఉండడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో బీసీలకు స్థానిక సంస్థలు ఎన్నికల్లో 42 శాతం కల్పిస్తామని, దీనిని స్థానిక సమరంలో అమలు చేసేందుకు సిద్ధమవుతోంది. దీంతో రాష్ట్రంలోని అన్ని పార్టీలు సైతం బీసీలకు 42 శాతం సీట్లు కేటాయించకపోతే ఎన్నికల్లో నష్టపోయే ప్రమాదం ఉంది. చట్ట ప్రకారంగా కేటాయించాలంటే రాజ్యాంగ సవరణ జరగాలి అందుకు పార్టీ పరంగా కేటాయించేందుకు కాంగ్రెస్ సిద్ధమైంది ప్రతిపక్ష పార్టీలు ఏ మేరకు పార్టీ పరంగా బీసీలకు సీట్లు కేటాయిస్తారో రేపు జరగబోయే ఎన్నికల వరకు వేచి చూడాల్సిందే.

### మాదక ద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి

# సమిష్టిగా కృషి చేద్దాం

### - మంచిర్యాల సి.ఐ. ప్రమోద్ రావు

**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా మంచిర్యాల సి.ఐ. మాట్లాడుతూ బాలబాలికలు, యువత డ్రగ్స్కు దూరంగా ఉండాలని, మాదక ద్రవ్యాలు తీసుకోవడం వలన భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు. ఎవరైనా డ్రగ్స్




విక్రయించినా, యువత తాము ఉన్న పరిసరాలలో ఇతరలు ఎవరైనా మాదక ద్రవ్యాలు తీసుకున్నట్లయితే వెంటనే డ్రగ్స్ హెల్ప్ లైన్ నం. 14446 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని, సామాజిక బాధ్యత తీసుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులతో డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగంగా ప్రతిజ్ఞ చేయించి, యాంటీ డ్రగ్స్ సంబంధిత వివరణాత్మక వీడియోలను స్క్రీన్ పై ప్రదర్శించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ రేఖ, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ సందీప్, సంబంధిత అధికారులు, అధ్యాపక వర్గం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# పిల్లలను చక్కని మార్గంలో నడిపించేది తల్లిదండ్రులే

### - మోటివేషనల్ అండ్ సైకాలజిస్ట్ సంద్ర సుధీర్

**జన్నారం, ఫిబ్రవరి 13, సూర్య మేజర్ న్యూస్ :**

పిల్లలను సన్మార్గంలో నడిపించే బాధ్యత జన్మనిచ్చిన తల్లిదండ్రులదేనని మోటివేషనల్ అండ్ సైకాలజిస్ట్ సంద్ర సుదీర్ అన్నారు. రాఘవేంద్ర విద్యా సంస్థల ఆధ్వర్యంలో గురువారం రాఘవేంద్ర సినిమా హాల్ ఆవరణలో తల్లిదండ్రులకు విద్యార్థులకు నిర్వహించిన మెగా మోటివేషనల్ క్లాస్ కార్యక్రమానికి సైకాలజిస్ట్ సంద్ర సుధీర్ కుమార్ , మోటివేషనల్ స్పీకర్ బొల్ల రాజేందర్, అలాగే మాటలతో విద్యార్థులు వారి తల్లిదండ్రులను ఉర్రూతలుగించిన మహిళ యాంకర్ సాకేతలు పాల్గొన్నారు. ముందుగా వారు స్టేజీపైకి రాగానే విద్యార్థులు లేచి




చప్పట్లతో పూలు చల్లి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అతిథిలతో పాటు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్, డైరెక్టర్ ఎర్ర నరేష్, కరస్పాండెంట్ ఎర్ర సంపత్, రాఘవేంద్ర లిటిల్ హాన్స్ పాఠశాల డీన్ హేమలత షిండే, ప్రిన్సిపల్ శ్రీనివాస్, రాఘవేంద్ర కరిమల కళాశాల ప్రిన్సిపల్ ఎదులాపురం లక్ష్మణ్, ఏఆర్ఎస్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ముత్యం




సతీష్, మాజీ పొనకల్ సింగిల్ విండో చైర్మన్ శీలం రమేష్, ఎర్ర ప్రమీల ప్రభాకర్ లు జ్యోతి ప్రజ్వలన చేశారు. విద్యార్థిని విద్యార్థులు కష్టమైన ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలకు ఎదగడానికి అవకాశం ఉంటుందని అన్నారు. చక్కగా చదువుకొని ఒక స్థాయికి ఎదిగితే జన్మనిచ్చిన తల్లిదండ్రులు ఎంతో సంతోషపడతారని అన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే గురువులు విద్యాబోధనతో మంచి మార్గంలో నడిపించడానికి దోహదపడుతుందని, చెడు వ్యసనాలకు దూరంగా ఉన్నప్పుడే ఎంచుకున్న స్థాయికి ఎదగవచ్చని అన్నారు. ముఖ్యంగా తరగతులకు డుమ్మా కొట్ట వద్దని దాంతో ఎంతో నష్టపోవడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు సన్మార్గంలో నడిపించడానికి ఈ మోటివేషనల్ క్లాస్ ఎర్ర చంద్రశేఖర్ నిర్వహించడం మీ అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమానికి వివిధ పాఠశాలలు, డిగ్రీ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

### గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో

# స్టేజ్-1, 2 అధికారులదే కీలక భూమిక

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**మొదటి పేజీ తరువాయి....**

వచ్చే సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం స్టేజ్ -1, 2 అధికారులను నియమించడం జరిగిందని, స్టేజ్-1 అధికారులు తమకు కేటాయించిన గ్రామపంచాయతీ సర్పంచ్ లు, వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్లు స్వీకరించడం, పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణ, బరిలో నిలిచిన అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు, నోటిఫికేషన్ వెలువడిన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళి పై సమీక్షించడం, ఎలాంటి వివాదాలు లేకుండా నామినేషన్ల ప్రక్రియ పూర్తి చేయడం వంటి విధులు నిర్వహిస్తారని తెలిపారు. స్టేజ్-2 అధికారులు తమకు కేటాయించిన గ్రామపంచాయతీ ఎన్నికల సామాగ్రి, పోలింగ్, అదనపు పోలింగ్ అధికారులతో కలిసి సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం, ఓట్ల



లెక్కింపు ప్రక్రియ పూర్తి చేయడం వంటి విధులు నిర్వహిస్తారని తెలిపారు. ఎన్నికల సామాగ్రి కవర్లు, డైరీలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, మాస్టర్ ట్రైనర్లు ఇచ్చిన శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారుల ఆదేశాల ప్రకారం విధులు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టేజ్-1, 2 అధికారులు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

### వాపీఎం జన్ మన్ యోజన పథకం పై

# అధికారులతో సమీక్ష సమావేశం

### - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాదు,సూర్య మేజర్ న్యూస్**

పీఎం జన్ మన్ యోజన పథకం పై గురువారం ఉట్నూర్ ఐటిడిఏ పిఓ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా సంబంధిత ఆయా శాఖల అధికారులతో కన్వర్జెన్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఉట్నూర్ ఐటిడిఏ పిఓ ఛాంబర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న మారుమూల ప్రాంతాల్లోని గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి జన జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్(పీఎం జన్మన్ యోజన) పథకం ప్రవేశపెట్టిందని ఈ పథకం మారుమూల ప్రాంతాల పీవీటీజీ (ముఖ్యంగా వర్ణించదగిన గిరిజన సమూహాలు) లను గుర్తించి సంక్షేమ అభివృద్ధి పథకాలు అందించే దిశగా ప్రారంభించడం జరిగిందనీ , 2023-24 నుంచి 2025-26 వరకు ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందని , కేంద్ర, రాష్ట్ర పథకాల ద్వారా పక్కా ఇళ్ల నిర్మాణం, రహదారుల అభివృద్ధి, మొబైల్ మెడికల్ యూనిట్ల ద్వారా ఆరోగ్య పరిరక్షణ, నిరంతర నీటి సౌకర్యం, ప్రతి ఇంటికీ విద్యుత్, అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటు, మల్టీపర్పస్ కేంద్రాలు, సోలార్ వీధి దీపాలు, మొబైల్ టవర్లు, ఒకేషనల్ విద్యా కేంద్రాలు జిల్లాలో ఏర్పాటు చేసేందుకు ఆయా శాఖల డిడబ్ల్యూఓ.,ఈఈపిఆర్, విద్యుత్ , సోలార్ , వైద్య, బిఎస్ఎన్ఎల్, కొత్త అంగన్వాడి భవనాల మంజూరు, రహదారులు,హౌసింగ్,విద్యుత్, తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లాలో 22 మల్టీ పర్పస్ సెంటర్లు మంజూరు కాగా అందులో 4 మల్టీ పర్పస్ సెంటర్లు పూర్తి చేయడం జరిగిందని పూర్తయిన సెంటర్లలో అంగన్వాడి కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధంచేసి పంపాలని, అలాగే 197 హ్యాబిటెశన్ లలో 90 హ్యాబిటెశన్ సోలార్ పవర్ కీ సంబంధించి క్వాలిటీ పారమీటర్ల నుపయోగించి ఏర్పాటు చేయడం జరిగిందని,అలాగే ఇప్పటివరకు కరెంట్ సరఫరా లేని హ్యాబిటేశన్స్ ఏమైన ఉంటే సర్వే చేసి నివేదికలు పంపాలని అన్నారు.సంబంధిత శాఖల వారీగా 15 రోజుల్లో తమ నివేదికలను పంపాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ యువరాజ్ ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్, సంబంధిత ఆట శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఐ కె 1ఎ గని యొక్క మ్యాన్ రైడింగ్ సిస్టము త్వరగా ప్రారంభిస్తాం

## - చైర్మన్ అండ్ మేనేజ్మెంట్ డైరెక్టర్ ఎన్. బలరాం

**శ్రీరాంపూర్ సూర్య మేజర్ న్యూస్:**





సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం, డైరెక్టర్ ఆపరేషన్ ఎల్.వి సూర్యనారాయణ, ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కె.వెంకటేశ్వర్లు శ్రీరాంపూర్ ఏరియాలోని ఐ కె 1 ఎ ఇందారం ఉపరితల గనులలో గురువారం ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం మాట్లాడుతూ, సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు అందరూ తమకు కేటాయించిన విధులను తప్పనిసరిగా ఎనిమిది గంటల సమయంలో నిర్వర్తించాలని, భారీ యంత్రాల వినియోగ సమయాన్ని పెంచాలని, సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు తప్పనిసరిగా హాజరవుతూ నిర్దేశిత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని, అలాగే పనిచేస్తున్న సూపర్వైజర్లు, మైనింగ్ సిబ్బంది, కోల్ కట్టర్, సపోర్ట్ మెన్ అండ్ వివిధ కేటగిరీలో పనిచేస్తున్న ఉద్యోగులతో చైర్మన్ మాట్లాడి వారికి కావలసిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. గనిలో పనిచేస్తున్న ఉద్యోగులు చైర్మన్‌తో మాట్లాడుతూ, గనిలో మాన్ రైటింగ్ సిస్టం రావడం ఆలస్యం అవుతుందని దీనిని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. చైర్మన్ ఉద్యోగుల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి మ్యాన్ రైటింగ్ సిస్టం త్వరగా ప్రారంభించడం జరుగుతుందని దానికి సంబంధించిన పనులను త్వరగా చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి దిశగా ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని ఆదేశించారు. భూగర్భ గనిలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరు రక్షణతో కూడిన ఉత్పత్తిపాదకత దిశగా పని చేయాలనీ, సింగరేణి సంస్థలో ఉద్యోగంలో చేరిన ఉద్యోగులు తప్పనిసరిగా ఐదు సంవత్సరాలు భూగర్భ గనులలో పని చేయాలని, ఐ కె 1 ఎ జీవితకాలం మరో 20 సంవత్సరాలు పెరిగిందని, ఉద్యోగులు తప్పనిసరిగా గని యొక్క నిర్దేశిత వార్షిక లక్ష్యాలు సాధించడానికి కృషి చేయాలని సూచించారు. ఉద్యోగులందరితో కలిసి క్యాంటీన్‌లో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం అల్పాహారాన్ని చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జనరల్ మేనేజర్ టి. శ్రీనివాస్, ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్, ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ బాజీ సైదా, ఇందారం ఉపరితల గని ప్రాజెక్టు ఆఫీసర్ ఎ.వెంకటేశ్వర్ రెడ్డి,గని మేనేజర్లు రవి కుమార్, నాగన్న, గని రక్షణ అధికారి సతీష్, గుర్తింపు సంఘం యూనియన్ నాయకులు మోతుక్కూరి కొమురయ్య, ఆర్. చంద్రమోహన్, గని పిట్ కార్యదర్శులు శ్రీకాంత్, నవీన్ రెడ్డి సంక్షేమ అధికారులు, ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

---

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే

# ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుక అవుతారు







## - ఎమ్మెల్యేలు పాయల్ శంకర్,పాల్వాయి హరీష్.

**మంచిర్యాల టౌన్,సూర్య మేజర్ న్యూస్**

పట్టభద్రుల,ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల లో బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుక అవుతారు అని ఎమ్మెల్యేలు పాయల్ శంకర్,పాల్వాయి హరీష్ అన్నారు.గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఒక హోటల్ లో జిల్లా స్థాయి ఎమ్మెల్సీ ఎన్నికల వర్క్ షాప్ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ,సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్, పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి, జిల్లా నాయకులు రఘునాథ్ వెరబెల్లి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన నిరుద్యోగులకు ఎన్నికల సమయంలో నిరుద్యోగ భృతి,2 లక్షల ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగ యువతను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. మరోవైపు ఉద్యోగులకు,ఉపాధ్యాయులకు డి ఏ ,పీఆర్సీ,పెండింగ్ బకాయిలు చెల్లించకుండా ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు.సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను, కాంట్రాక్టు టీచర్లను అధికారంలోకి వచ్చిన వెంటనే రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటి వరకు ఇచ్చిన హామీ నెరవేర్చకుండా వారిని మోసం చేశారని ఆరోపించారు. పట్టభద్రులు, ఉపాధ్యాయులు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీజేపీ అభ్యర్థులు గెలిస్తే నిరుద్యోగ యువత, ఉపాధ్యాయుల పక్షాన వారి గళాన్ని అసెంబ్లీ వినిపించి వారి సమస్యలకు పరిష్కారం అయ్యే వరకు పోరాటం చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నగునూరి వెనకటేశ్వర్ గౌడ్,మాజీ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్,సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్,ముల్కల్ల మల్లారెడ్డి,రావుల రామనాథ్, గోనె శ్యామ్ సుందర్ రావు,రజనీష్ జైన్, పట్టి వెంకట కృష్ణ,దుర్గం అశోక్,కొయ్యల ఏమాజీ, అరుముళ్ల పోషం,మున్నా రాజా సిసోడియా, బుస నర్సింహులు,సునీల్ రెడ్డి,చల్లా నారాయణ రెడ్డి,అమరరాజుల రాజు,జోగుల శ్రీదేవి,తదితరులు పాల్గొన్నారు.

---

## విద్యార్థులకు బ్యాంకు లావాదేవీలపై అవగాహన

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 13, సూర్య మేజర్ న్యూస్:**

తాండూర్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో సెంటర్ ఆఫ్ ఫైనాన్స్ లిటరెస్ లో భాగంగా ఎన్సీఎఫ్ఇ నేషనల్ సెంట్రల్ ఫర్ ఫైనాన్స్ ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాండూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ ఇంద్దాల్ హాజరు అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు లావాదేవీల పైన ఆన్లైన్లో జరుగుతున్న మోసాల పైన, బ్యాంకులో ఉన్న అనేక రకాలైనటువంటి లోన్స్ పైన, విద్యార్థిని విద్యార్థులకు ఎడ్యుకేషన్లో,విద్యాలక్ష్మి పోర్టల్,వీటి పైన అవగాహన కలిగి ఉండాలి అన్నారు. ఎన్సిఎఫ్ఇ కౌన్సిలర్ ఎన్నాం అశోక్ విద్యార్థిని విద్యార్థులకు, బ్యాంకులో ఉన్నటువంటి ఖాతాలపైన, లోన్ల పైన, ఆన్లైన్లో జరుగుతున్నటువంటి మోసాల పైన,విద్యార్థులకు వీడియోల రూపంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ కవిత, సీఎఫ్ఎల్ కౌన్సిలర్స్ రవి,సత్యనారాయణ,పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



---

## ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి కృషి చేయాలి

### - ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకుడు నందిపాట రాజు

**మందమర్రి, ఫిబ్రవరి 13, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి మండలంలో ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి కృషి



చేయాలని మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రలో మండల విద్యాధికారి శ్రీనివాస్ ను గురువారం ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు నందిపాట రాజ్ కుమార్ కోరారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సమగ్ర మూల్యాంకణం చేపట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన గుణాత్మకమైన విద్యను అందించడం కోసం ఉపాధ్యాయుల పనితీరును, ప్రభుత్వ ఆదేశాల మేరకు మెను ప్రకారం స్వయం సహాయ సంఘాల మధ్యాహ్న భోజనం పథకాన్ని ఏ విధంగా అమలు చేస్తున్నారో మండలంలోని మోడల్ పాఠశాల, బాలికల జ్యోతి బా పూలే గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలలను పర్యవేక్షించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదోవ తరగతి ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అలాగే ప్రైవేట్ పాఠశాలల పనితీరుపై కూడా దృష్టి సారించాలనీ వారు కోరారు.

## ఉరి వేసుకుని వ్యక్తి మృతి

**సోన్, ఫిబ్రవరి 13 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని గంజాల్ గ్రామానికి చెందిన వ్యక్తి బుధవారం రాత్రి ఉరి వేసుకుని చనిపోయినట్లు ఎస్సై గోపి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం గంజాల్ గ్రామానికి చెందిన మృతుడు పుప్పల్ల లింగయ్య(42) గత కొన్ని సంవత్సరాల నుంచి మద్యానికి బానిసై మద్యం తాగుతూ ఎలాంటి పని చేయకుండా ఉండేవాడని బుధవారం రాత్రి తన భార్య పిల్లలతో అన్నం తిని మద్యం మత్తులో ఇంట్లో పడుకోను బయటనే రేకుల షెడ్డు కింద పడుకుంటా అని చెప్పి , రాత్రి రేకుల షెడ్డు నందు గల ఇనుపరాడుకు ఉరివేసుకొని చని పోయాడని, మృతునికి భార్య, ఇద్దరూ కుమార్తెలు ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### - లక్షెట్టిపేట ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా అభినయ్

**లక్షెట్టిపేట, ఫిబ్రవరి 13, సూర్య మేజర్ న్యూస్:**

లక్షెట్టిపేట సర్కిల్ పరిధిలోని మూడు మండలాలైన లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం జర్నలిస్ట్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని లక్షెట్టిపేట సర్కిల్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన అధ్యక్షుడు చింత అభినయ్ అన్నారు. పట్టణంలోని స్థానిక ఐబీ విశ్రాంత భవన్ లో ఎలక్ట్రానిక్ మీడియా పూర్వ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంఘం సభ్యులు హాజరై ఎన్నిక నిర్వహించారు. లక్షెట్టిపేట సర్కిల్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా మెజారిటీ సభ్యుల మద్ధతుతో మహా న్యూస్‌లో జర్నలిస్ట్‌గా పని చేస్తున్న చింత అభినయ్‌ను బుధవారం సాయంత్రం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విధంగా త్వరలో మిగిలిన పదవులకు కూడా అభ్యర్థులను ఎన్నుకోనున్నట్లు వివరించారు. అనంతరం అధ్యక్షులుగా ఎన్నికైన చింత అభినయ్ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని మూడు మండలాలైన లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం జర్నలిస్ట్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకముంచి పదవి కట్టబెట్టిన ప్రతి జర్నలిస్ట్ కు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వెల్లడించారు. పదవితో తనపై మరింత బాధ్యత పెరిగిందని ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే వారధులుగా జర్నలిస్ట్ లు పని చేస్తారన్నారు. పదవి వరించిన అభినయ్ కి సహచర జర్నలిస్ట్ మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు. పలు సంఘాల నాయకులు శాలువా పూలమాలలతో సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు పేరం రమేష్, మెట్టు మనోజ్ కుమార్,బుర్ర శ్రీనివాస్ గౌడ్,ఎర్రం తిరుపతి,సోక్రటిస్,నిజమోద్ధిన్,గడ్డం వినీత్,అనిల్,రాజేష్,అప్పని ప్రదీప్,పోతు వినీత్,మహేష్, సంతూ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## పన్ను చెల్లించండి

### - అభివృద్ధికి సహకరించండి - ఇకపై ఫ్లెక్సీల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి - పురపాలక సంఘం ఖానాపూర్

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ పట్టణంలోని ప్రజలు అందరూ ఇంటి పన్ను చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని పురపాలక సంఘం కమిషనర్ తెలిపారు. ఇంటి పన్ను చెల్లించని వారి ఆస్తులను జమచేసి మున్సిపల్ చట్టం 2019 ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని వారు అన్నారు. అదే విధంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఖానాపూర్ పట్టణంలో పండగలు, ప్రారంభోత్సవాలు, రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు ఎక్కడ కూడా అనుమతులు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవద్దని అన్నారు. ఎవరైతే అనుమతులకు విరుద్ధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తారో వారిపై చట్టం 2019 ప్రకారం చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమీషనర్ తెలిపారు.

## కుష్టు వ్యాధిపై అపోహలు వీడాలి

### - డి. ఎన్. ఎం. వో. డాక్టర్ సాగర్

**ఇచ్చోడ, ఫిబ్రవరి 13,సూర్య మేజర్ న్యూస్**

ప్రజలు కుష్టు వ్యాధిపై అపోహలు వీడాలని జిల్లా కుష్టు నివారణ విభాగం వైద్యులు డాక్టర్ సాగర్ అన్నారు. మండలంలోని టీజీ.టీ. డబ్ల్యూ.యూ.ఆర్ .జే .సి బాయ్స్‌లో స్పర్శ్ లెప్రసీ అవేర్నెస్ కాంపెయిన్ లో భాగంగా గురువారం అవగాహన కార్యక్రమాన్ని ఇచ్చోడ పి. హెచ్. సి. ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ సాగర్ మాట్లాడుతూ శరీరం పై పాలిపోయిన,రాగి రంగు గల మొద్దుబారిన మచ్చలు, కాళ్ళు, చేతుల్లో తిమ్మిర్లు రావడం కుష్టు వ్యాధి లక్షణాలు అని



పేర్కొన్నారు. కుష్టు వ్యాధికి ఆధునిక చికిత్స అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా లభిస్తుంది అని తెలిపారు. ప్రారంభం దశలో గుర్తించి చికిత్స తీసుకుంటే ఎలాంటి అంగవైకల్యం కలగదన్నారు. చికిత్స లో ఉన్న కుష్టు రోగులతో ఇతరులకు సోకదన్నారు.కుష్టు రోగులను అందరూ ఆదరించాలన్నారు.అనుమానితులు దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రులను సంప్రదించాలని సూచించారు.అనంతరం ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గోవర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్,రాథోడ్ కైలాష్ (హెల్త్ అసిస్టెంట్) ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు అలాగే ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మా సామాజిక వర్గం అనే ధీమా నా ?

### - ముక్త కంఠంతో ఖండించిన బీసీ సంక్షేమ సంఘం

**మందమర్రి, ఫిబ్రవరి 13, సూర్య మేజర్ న్యూస్.**

బిసిల ఆత్మ గౌరవాన్ని కించపరుస్తూ, చులకన చేస్తూ అవమాన పరిచే విధంగా మాట్లాడిన మాల సంఘం నాయకులు పైడిమల్ల నర్సింగ్ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని బహుజన కులాలతో పాటు బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ బిసిలలో ఐక్యత లేదనీ, వారికి ఎప్పటికీ రాజ్యాధికారం దక్కదని, రాజకీయం అంటే వారికి తెలియదని ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీసేలా చేసిన వ్యాఖ్యలపై బీసీ సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే మా సామాజిక వర్గం అనే ధీమాతో ఏం చేసినా, ఏం మాట్లాడినా మనదే చెల్లుతుందనే ధోరణిలో బీసీలను అగౌరవ పరచటం మాల సంఘం వైఖరా ? లేదంటే మీ సొంత వైఖరా అనేది స్పష్టంగా చెప్పాలనీ వారు డిమాండ్ చేశారు. మేమెంతో – మాకంతా అనే నినాదంతో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గత రెండు దశాబ్దాలుగా బిసిల హక్కుల కోసం పోరాటం చేపట్టి బీసీలను చైతన్యవంతులను చేశారని అన్నారు. బిసిల ఐక్యతను గుర్తించిన అన్ని రాజకీయ పార్టీలు బిసి నినాదంతో ముందుకు వెళ్తుంటే, మాల సంఘం నాయకులు బహుజనుల ఐక్యతకు భంగం కలిగించే విధంగా మాట్లాడటం సమంజసం కాదన్నారు. బిసిల రాజకీయ చైతన్యాన్ని గుర్తించి నేడు కాంగ్రెస్ పార్టీ బిసి నాయకుడికి తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడిగా అవకాశం కల్పించిందని, బిసి నాయకుడికి బిజెపి పార్టీ కేంద్ర మంత్రిగా రాష్ట్రం నుంచి అవకాశం కల్పించిందని వారు గుర్తు చేశారు. బహుజన కులాలు ఏకమై బహుజన రాజ్యాధికారం కోసం పోరాటం చేయాల్సిన తరుణంలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం బహుజనుల ఐక్యతను విచ్చిన్నం చేయడమేనని వారు మండిపడ్డారు. ఇప్పటికైనా మాల సంఘం నాయకులు తమ వైఖరి మార్చుకుని బహుజన కులాల పట్ల అనుచిత వాఖ్యలు మానుకోని బీసీలకు క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో అన్ని కులాల నేతృత్వంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## కాలి బూడిద అయిన శనగ పంట

### - రోదిస్తున్న రైతు కుటుంబం

**కుబీర్,ఫిబ్రవరి 13,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ గ్రామంలోని ఆకం బోజన్న అనే వ్యవసాయ రైతు మూడు ఎకరాల భూమి 60 వేల రూపాయలకు కౌలుకు తీసుకొని రబి పంట



శనగ వేయగా గత మూడు రోజుల నుండి కోసి తేదీ 12న సాయంత్రం ఐదు గంటల వరకు ఒక దగ్గర కుప్పచేసి ఇంటికి వెళ్ళిపోగా, కుప్ప



భగమంటూ కాలిపోతున్న దృశ్యాన్ని గ్రామస్తులు గమనించి రైతుకు తెలియజేయగా, రైతు కుటుంబం కాలిపోతున్న పంటను చూసి, వారి అర్ధనాదాలు చూసి గ్రామస్తులు కంటతడి పెట్టారు. ఇట్టి విషయం తక్షణమే సమాచారం అందుకున్న పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రైతు కుటుంబానికి భరోసా ఇచ్చారు. విషయం తెలుసుకున్న సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సావ పండరి నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్, సౌత్ ఇండియా చైర్మన్ గంప హనుమా గౌడ్, ఆదేశాల మేరకు వెళ్లి చూడగా కాలి బూడిద అయిందని గమనించి, వెంటనే కుబీర్ మండల తహసికి అశోక్‌కి, కుబీర్ మండల వ్యవసాయ అధికారి సారికకి నిరుపేద రైతు కుటుంబానికి ప్రభుత్వం నష్టపరిహారం అందించి సహకరించాలని వినతి పత్రములు అందించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన అధికారులు రెవెన్యూ డిపార్ట్మెంట్ అధికారులు తక్షణమే వ్యవసాయ భూమిలోకి వెళ్లి పంచనామ చేసి జరిగిన నష్టమును అంచన వేశారు. ఈ కార్యక్రమంలో అరుణ రెడ్డి, రైతులు దశరథ్, ముచ్చిండ్ల దిగంబర్ పలువురు గ్రామస్తులు ఉన్నారు.

### గాంధారి ఖిల్లా జాతర ఏర్పాట్లను

## పరిశీలించిన అధికారులు

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 13, సూర్య మేజర్ న్యూస్.**

మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొక్కలగుట్ట గ్రామపంచాయతీ లోని గాంధారి ఖిల్లా జాతర ఈనెల



14,15 ,16 తేదీల్లో జరగడం జరుగుతుంది, ఈ జాతర జరగబోయే ప్రాంతాన్ని గురువారం మంచిర్యాల్ ఆర్డీవో గూడూరి శ్రీనివాసరావు, మందమర్రి ఎమ్మార్వో సతీష్ కుమార్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, రామకృష్ణాపూర్ ఎస్సై జి రాజశేఖర్ పరిశీలించారు, ఈ జాతర పరిసరాలను, రోడ్లు అదేవిధంగా ఈ జాతర నిర్వాహన సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ ఏరియాస్, చెక్ పోస్ట్ పాయింట్లు పరివేక్షించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జాతర జరిగే సమయాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు తెలిపారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ

## బిజెపి బలపరిచిన అభ్యర్థినీ గెలిపించాలి

**సారంగాపూర్, ఫిబ్రవరి 13,సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ మండలం మలక్ చించోలి గ్రామంలో గురువారం కాల్వ నరేష్ పట్టభద్రులను కలిసి ఉమ్మడి ఆదిలాబాద్ నిజామాబాద్ కరీంనగర్ మెదక్ బిజెపి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి పట్టా భద్రుల సమస్యలపై పోరాడే వ్యక్తినీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి



అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బిజెపి మండల అధ్యక్షులు కాల్వ నరేష్ అన్నారు. ఆయన వెంట నాయకులు శేఖర్ గంగాధర్ కార్తీక్ నవీన్ మహిపాల్ మహేష్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉనిర్దేశించుకున్న లక్ష్యాన్ని అధిగమించాలి

### - సింగరేణి ఉద్యోగుల్లో ఉత్సాహాన్ని నింపిన సి అండ్ ఎండీ బలరాం

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 13, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి సంస్థ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం, డైరెక్టర్ ఆపరేషన్ ఎల్ వి.సూర్యనారాయణ, ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కె.వెంకటేశ్వర్లు బెల్లంపల్లి ఏరియా లో బుధవారం రాత్రి పర్యటించారు. మొదటగా గోలేటి సి హెచ్ పి కి చేరుకున్నారు. తదుపరి ఉద్యోగులతో మాట్లాడారు సిహెచ్ పి నిర్వాహణ పాటిస్తున్న రక్షణ, దూళి నియంత్రణ చర్యలను అడిగి తెలుసుకుని ఉద్యోగులను అభినందించి సన్మానించారు. ఏఐ(కృత్రిమ మేధా)తో కూడిన రక్షణ నియమాలు వివరించే సౌండ్ సిస్టం ను చూసి సిబ్బందిని ప్రశంసించారు. జాతీయ రహదారి పక్కన ఉన్నప్పటికీ దుమ్ము లేకుండా ఆదర్శంగా నిర్వహిస్తున్న తీరు, నాటిన మొక్కలను వివరాలను అడిగి తెలుసుకున్నారు. బెల్లంపల్లి ఏరియా కు నిర్దేశించుకున్న లక్ష్యాలను అధిగమించాలని అన్నారు. అనంతరం అర్ధ




రాత్రి ఖైరిగుర ఉపరితల గనికి చేరుకున్నారు. ఉద్యోగులు ఘనంగా స్వాగతం పలికారు. ఓసిలో చేపడుతున్న రక్షణ చర్యలు, ఉత్పత్తి, యంత్రాల వినియోగం ఉద్యోగులు సమిష్టి కృషిని తెలుసుకున్నారు. బెల్లంపల్లి ఏరియా ఉత్పత్తి లక్ష్య సాధనలో ముందుంటుందని బెల్లంపల్లి ఏరియా జిఎం ఎం.శ్రీనివాస్ మరియు ఉద్యోగులపై తనకు నమ్మకం ఉందన్నారు. కార్మికుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. మహిళా ఉద్యోగులు అన్ని డిజిగ్నేషన్ పనులు చేయడం తెలుసుకొని వారిని అభినందించారు. ప్రధానంగా దుమ్ము లేవకుండా తీసుకుంటున్న చర్యలు బాగున్నాయని, గత ఏడాది కన్నా ఈ ఆర్థిక సంవత్సరంలో లాభాలు ఎక్కువగా వస్తాయని ఉద్యోగుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఖైరిగుర ఓసి ఈస్ట్ వ్యూ పాయింట్ కు చేరుకొని పని స్థలాలు, విద్యుత్ వెలుగుల ఏర్పాట్లను పర్యవేక్షించి అధికారులు, పర్యవేక్షకులకు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియా జిఎం ఎం.శ్రీనివాస్, ఏఐటియుసి బ్రాంచి కార్యదర్శి ఎస్ తిరుపతి, ఎస్ఓ టు జిఎం కె.రాజమల్లు, పిఓ ఎం.నరేందర్ వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

